ఖమ్మం, భద్రాద్రి కొత్తగూడెం
టీ-మీడియా
సామాజికం.. ప్రజల పక్షం...
సంపుటి : 17
సంచిక : 104
పేజీలు : 3
మంగళవారం, డిసెంబర్ 30, 2025
GSTIN:36FDKPS1308P1ZX | Digital, tmedia.net.in
ఎడిటర్ : శనగపాటి మురళీకృష్ణ

# ఘోర రోడ్డు ప్రమాదం

## -ఇద్దరు మృతి




**టీ మీడియా, డిసెంబర్ 29, తల్లాడ:** తెల్లవారుజామున 5:30 గంటల సమయములో తల్లాడ మండలం, మిట్టపల్లి సమీపంలోని శంకర్ డాబా వద్ద కల్లూరు నుండి తల్లాడ వైపు వస్తున్న కారు తల్లాడ నుండి కల్లూరు వైపు వెళ్తున్న లారీ డీ కొన్న ప్రమాదంలో ఇద్దరు అక్కడికి అక్కడే మృతి చెందారు. సమాచారం తెలుసుకున్న స్థానిక తల్లాడ ఎస్సై (2) వెంకటేష్,

మిగతా 3లో

# సమిష్టి కృషితో నేరాల నియంత్రణ

- స్వల్పంగా పెరిగిన రోడ్డు ప్రమాదాలు..
- తగ్గిన దోపిడీలు, దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు..
- 9శాతం పెరిగిన రికవరీ
- సైబర్ నేరగాళ్లు దోచుకున్న రూ.4.5 కోట్లు రికవరీ..బాధితుల ఖాతాలో జమ.. మరో 1.5 కోట్లు హోల్డ్
- లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిష్కారం...
- ఈ ఏడాదిలో 9,792 కేసులు నమోదు
- వార్షిక నివేదిక - 2025 వెల్లడించిన పోలీస్ కమిషనర్ సునీల్ దత్

**టీ మీడియా, డిసెంబర్ 29, ఖమ్మం**

పోలీస్ యంత్రాంగం సమిష్టి కృషితో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ పరిధిలో నేరాలు నియంత్రణలో ఉన్నాయని పోలీస్ కమిషనర్ సునీల్ దత్ తెలిపారు. సోమవారం పోలీస్ కమిషనర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఖమ్మం పోలీస్ కమిషనరేట్ వార్షిక నివేదిక- 2025 ను పోలీస్ కమిషనర్ వెల్లడించారు. సమర్థవంతమైన పోలీసింగ్‌తో ఈ ఏడాది దోపిడీలు, ఇంటి దొంగతనాలు, చైన్ స్నాచింగ్, హత్యలు, హత్యాయత్నాలు వంటి ప్రధాన నేరాలు గణనీయంగా తగ్గాయన్నారు. గత ఏడాదితో పోలిస్తే చోరీ సొత్తు రికవరీ 9 శాతం, నేరాలను ఛేదించడం 11 శాతం పెరిగిందన్నారు. సైబర్ నెరగాళ్లు దోచుకున్న సుమారు 4.5 కోట్ల నగదును భాదితుల అకౌంట్లలోకి తిరిగి జమా అయ్యేలా చేయడంతో పాటు మరో 1.5 కోట్ల రూపాయలు హెూల్డ్ చేసేలా చర్యలు తీసుకున్నామని తెలిపారు. లోక్ ఆధాలాత్ ద్వారా 36,709 కేసుల పరిస్కారం లభించిందన్నారు. ప్రాసిక్యూషన్ అధికారులు, పోలీసుల సమన్వయంతో దోషులకు శిక్ష శాతం పెరిగిందన్నారు. ఈ ఏడాది జరిగిన 928 రోడ్డు ప్రమాదాలలో 332 మంది మృతి చెందారని, మరో 809 మంది గాయపడ్డారని తెలిపారు. గంజాయి సేవించే వారిపైన కేసులు నమోదు చేయడంతో గంజాయి సరఫరా కట్టడి చేశామన్నారు. శాంతి భద్రతల పరిరక్షణలో నేరాల నియంత్రణకు విజుబుల్ పోలీసింగ్ విధానాన్ని అమలు చేస్తున్నామని, నేరాలు జరిగే చోటుకు ఉన్నతాధికారులు పరిశీలనకు వెళ్లడం ద్వారా వాటి పరిష్కారంతో పాటు నేరాల కట్టడికి చర్యలు చేపట్టామన్నారు. పోలీస్ పెట్రోలింగ్, ఆకస్మిక వాహనాల తనిఖీ, కమ్యూనిటీ కాంటాక్టు కార్యక్రమాలు, ప్రజలతో




సమన్వయం, ప్రధాన కార్యక్రమాలు నిర్వహించడం ద్వారా నేరాల నియంత్రణకు చర్యలు చేపట్టామన్నారు. సాంకేతిక పరిజ్ఞానం వినియోగంలో అధికారులు, సిబ్బందికి శిక్షణ నిప్పించడం ద్వారా ఫింగర్ ప్రింట్స్, ఇతర ఆధారాల సేకరణ ద్వారా చోరీ సొత్తును రికవరీ చేయడంలో గణనీయమైన పురోగతిని సాధించామన్నారు. చోరీ కేసుల్లో నిందితులను త్వరగా గుర్తించడం, వారి కదలికలపై నిఘా పెట్టడం, జైలు నుంచి విడుదలైన నేరస్థులపై నిఘా వేయడం ద్వారా ఘటనలను కట్టడి చేశామన్నారు. సీసీ కెమెరాల ఏర్పాటులో ప్రజల భాగస్వామ్యం ముఖ్యమని, ప్రతి కాలనీలో సీసీ కెమెరాల ఏర్పాటుకు ప్రజలు ముందుకు రావాలన్నారు. రోడ్డు ప్రమాదాల నియంత్రణలో భాగంగా బ్లాక్ స్పాట్‌గా గుర్తించిన ప్రదేశాల్లో లోపాలను సరిదిద్ది సిగ్నల్ లైట్లు, బారికేడ్ల వినియోగం, రేడియం స్టిక్కర్లతో సైన్ బోర్డులు, స్పీడ్ బ్రేకర్ల ఏర్పాటు చేశారు. విద్యా సంస్థల్లో సైబర్ నేరాలు, మాదకద్రవ్యాలపై అవగాహన కార్యక్రమాలు నిర్వహించారని తెలిపారు. ఈ విలేకరుల సమావేశంలో అడిషనల్ డీసీపీలు ప్రసాద్ రావు, రామానుజం, ఏసీపీలు వసుంధర యాదవ్, రమణమూర్తి, తిరుపతిరెడ్డి, మహేష్, సర్వర్, సత్యనారాయణ పాల్గొన్నారు.




## ప్రాధాన్యత కార్యక్రమాలపై

# బ్యాంకర్లు దృష్టి

## -అదనపు కలెక్టర్ శ్రీనివాస రెడ్డి

**టీ మీడియా, డిసెంబర్ 29,ఖమ్మం**

ప్రభుత్వ ప్రాధాన్యత కార్యక్రమాలపై బ్యాంకర్లు ద ృష్టి సారించాలని వాటిని విజయవంతం చేసేందుకు సహకరించాలని అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి అన్నారు.సోమవారం అదనపు కలెక్టర్ కలెక్టరేట్ లో బ్యాంకర్లతో డీసీసీ, డి.ఎల్.ఆర్.సి. సమావేశం నిర్వహించారు.ఈ సందరరేగా అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డి మాట్లాడుతూ రెండవ త్రైమాసికం ముగిసే నాటికి ఖమ్మం జిల్లాలో ప్రాధాన్యత రంగం నందు నిర్దేశించుకున్న రుణ పంపిణీ లక్ష్యంలో 54.15 శాతం పూర్తి చేయడం జరిగిందని అదనపు కలెక్టర్ తెలిపారు. 2025-26 ఆర్థిక సంవత్సరానికి జిల్లాలో 97 కోట్ల రూపాయల విద్య రుణాలు అందించాలని లక్ష్యం పెట్టుకున్నప్పటికీ ఇప్పటి

మిగతా 3లో

# అంబాల కన్నుమూత

**కుప్పకూలిన నిలువెత్తు మానవత్వం**

**జీళ్ళ చెరువులో విషాదఛాయలు**



**టీ మీడియా, డిసెంబర్ 29, కూసుమంచి** :మానవత్వం సంతరించుకున్న ప్రముఖ హేతువాది అంబాల నరసయ్య(95) గత కొన్ని రోజులుగా అనారోగ్యంతో బాధపడుతూ సోమవారం ఆయన కన్నుమూశారు. ఖమ్మం జిల్లా కూసుమంచి మండలం జీళ్ళచెరువు గ్రామానికి చెందిన అంబాల లక్ష్మమ్మ పిచ్చయ్య దంపతులకు ముగ్గురు సంతానంలో నరసయ్య రెండవవాడు. మ ృతుడు అంబాల నరసయ్యకు భార్య నరసమ్మ, కుమారులు సత్యనారాయణ రాము విజయభాస్కర్ కుమార్ సుజాతలు ఉన్నారు. స్వతహాగా ఆయన గొప్ప ఆస్తికవాది. గ్రామంలో దక్షిణ తిరుపతిగా పేరుగాంచిన శ్రీ వేంకటేశ్వర స్వామి దేవస్థానం నిర్మాణంలో ఆయన క్రియాశీలక పాత్ర ఎంతగానో ఉంది. దేవాలయ పునాదులలో ఆయన గుర్తులు మరువలేనివి. నూనూగు మీసాల వయసులోనే నిజాం రజాకార్లకు వ్యతిరేకంగా సాగుతున్న ఉద్యమంలో తన చురుకైన పాత్ర పోషించారు. ఆర్థిక వాదిగా ఉన్నటువంటి ఆయన సైన్స్ పట్ల ఆకర్షితులై అనేక పుస్తకాలు చదివి ప్రశ్నించే తత్వానికి మారిండు. కార్యక్రమంలో ఆయన కరుడుగట్టిన హేతువాదిగా ప్రజల మన్ననలు పొందారు. మూఢనమ్మకాలను నిరసిస్తూ ఆకర్షితులయ్యారు. గ్రామంలో అనేక అభివ ృద్ధి కార్యక్రమాలలో చురుకుగా పాల్గొనేవారు పాఠశాల నిర్మాణంలో ఆనాటి ఉపాధ్యాయుడు గోపగాని సత్యం సార్ తో కలిసి పాఠశాలను ఎంతో అభివ ృద్ధి చేయించారు. మూగజీవ్వాలంటే అమితమైన ప్రేమ గల ఆయన వాటికోసం ఒక వెటర్నరీ హాస్పటల్ కూడా నిర్మింప చేశారు. ఆనాడు తన గ్రామంలో ఒక కులాన్ని వెలివేసే క్రమంలో అడ్డుకొని ఆ కులానికి అండగా నిలిచి తన మానవత్వాన్ని చాటారు. అంబాల నరసయ్య అంటే మానవత్వానికి ప్రతిరూపమని గ్రామస్తులు భావిస్తారు. కాంగ్రెస్ పార్టీలో చురుకుగా పాల్గొంటూనే గ్రామ అభివృద్ధిలో తనదైన శైలిలో ముద్రవేశారు. జిల్లాలో హేతువాద ఉద్యమాన్ని మరింత బలోపేతం చేయటంలో ఆయన క ృషి ఎనలేనిది. ఆనాడు హేతువాద సంఘం రాష్ట్ర అధ్యక్షులు కత్తి పద్మారావు తో కలిసి జిల్లాలోని అనేక గ్రామాలలో హేతువాద సంఘం సభలు సమావేశాలు నిర్వహించి శిక్షణ తరగతులు నిర్వహించారు. హేతువాద సంఘం జిల్లా ఉపాధ్యక్షులుగా రాష్ట్ర కమిటీ లో ప్రధాన పాత్ర పోషిస్తూ ఉద్యమాన్ని ఉరుకులు పెట్టించారు. ఆనాటి హేతువాద సంఘం అధ్యక్షులు రాధాక ృష? వల్లంపాటి నాగేశ్వరరావు తదితరుల నాయకత్వంలో ఆయన పనిచేస్తూ తమ గ్రామంలో మూడు దఫాలుగా శిక్షణ తరగతులు సమావేశాలు నిర్వహించారు గైకొల్లాయపల్లి గ్రామంలో చూస్తుండగానే మంటలు చలరేకటం ఆ గ్రామస్తులు భయభ్రాంతులకు గురై గ్రామానికి

మిగతా 2లో

# దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలి..

**-స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ శ్రీజ**

**-ప్రజావాణిలో అర్జీలు స్వీకరణ**

**టి మీడియా, డిసెంబర్ 29,ఖమ్మం:**ప్రజావాణి దరఖాస్తులను సత్వరమే పరిష్కరించాలని స్థానిక సంస్థల అదనపు కలెక్టర్ డాక్టర్ పి. శ్రీజ జిల్లా అధికారులను ఆదేశించారు.కలెక్టరేట్ సమావేశ మందిరంలో సోమవారం నిర్వహించిన ప్రజావాణి కార్యక్రమంలో స్థానిక సంస్థల అదనపు కలెక్టర్, అదనపు కలెక్టర్ పి. శ్రీనివాస రెడ్డితో కలిసి ప్రజల నుండి అర్జీలను స్వీకరించారు.నేలకొండపల్లి గ్రామానికి చెందిన ఐతనబోయిన ఉమ సింగరెడ్డి పాలెం రెవెన్యూ నందు సర్వే నెంబర్ 131,132, 132ఇ లలో తమకు ఉన్న భూమి రాజకీయ పలుకుబడితో కొంతమంది ఆక్రమించాలని చూస్తున్నారని, బెదిరిస్తున్నారని, తమకు న్యాయం చేయాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఈ విభాగం పర్యవేక్షకులకు రాస్తూ అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు.ఖమ్మం రూరల్ మండలం ఏదులాపురంకు చెందిన నంద్యాల శ్రీనివాస రావు ప్రభుత్వ సీలింగ్ భూమి సర్వే నెంబర్ 101,104 లో గల 13 ఎకరాలను 13 మంది నిరుపేదలకు 1976-77 లో ఇందిరా గాంధీ ప్రభుత్వం పంపిణీ చేయడం జరిగిందని, అట్టి భూమిని కొంతమంది ఆక్రమించుకున్నారని,ప్రభుత్వం స్పందించి భూమిని స్వాధీనం చేసుకుని పట్టాదారులకు తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, కలెక్టరేట్ ఏఓకు వ్రాస్తూ పరిశీలించి అవసరమైన చర్యలు తీసుకోవాలని అన్నారు. వైరా మండలం రెబ్బవరం గ్రామానికి చెందిన సుబ్బమ్మ తన కుమారుడు 30 గుంటల భూమిని బలవంతంగా రిజిస్ట్రేషన్ చేయించుకున్నాడని తన భూమి తిరిగి ఇప్పించాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా సంక్షేమ అధికారికి అవసరమైన చర్యలు తీసుకోవాలని అదనపు కలెక్టర్ తెలిపారు. తిరుమలాయపాలెం మండలం ఇస్లావత్ తండాకు



చెందిన ఇస్లావత్ బుజ్జి తనకు సదరం సర్టిఫికెట్ లో వికలాంగత్వం తప్పుగా నమోదు కావడం వల్ల దివ్యాంగుల పెన్షన్ ఆగిపోయిందని తనకు సరైన సర్టిఫికెట్ జారీ చేసి దివ్యాంగుల పెన్షన్ వచ్చేలా చూడాలని కోరుతూ దరఖాస్తు చేసుకోగా, జిల్లా గ్రామీణ అభివృద్ధి అధికారితో అవసరమైన చర్యలు చేపట్టాలని కలెక్టర్ సూచించారు. ఇట్టి ప్రజావాణి కార్యక్రమంలో డిఆర్ఓ ఏ. పద్మశ్రీ, జెడ్పీ సీఈఓ దీక్ష రైనా, డీఆర్డిఓ సన్యాసయ్య, జిల్లా అధికారులు, కలెక్టరేట్ ఏఓ కె. శ్రీనివాస రావు, అధికారులు, తదితరులు పాల్గొన్నారు.



## సెల్ ఫోన్ ను అప్పగించిన ఎస్ఐ

**టీ మీడియా, డిసెంబర్ 29, సింగరేణి (కారేపల్లి):** పోగొట్టుకున్న సెల్ ఫోన్ను రికవరీ చేసిన పోలీసులు సోమవారం యాజమానురాలికి అందజేశారు. ఇల్లందు కు చెందిన సమీనా కౌసర్ ఏడాది క్రితం తన సెల్ ఫోన్ ను కారేపల్లిలో పొగొట్టుకుంది. మహిళ ఇచ్చిన పిర్యాదు తో విచారించిన ఎస్సై బైరు గోపి పోగొట్టుకున్న ఫోన్ ను రికవరీ చేశారు. దానిని కారేపల్లి పోలీస్ స్టేషన్లో సమీనా కౌసర్కు అప్పగించినట్లు ఎస్సై తెలిపారు.



## సింగరేణి మెయిన్ రోడ్డుకు నూతన శోభ

**టీ మీడియా, డిసెంబర్ 29,సింగరేణి(కారేపల్లి):**ఖమ్మం జిల్లా సింగరేణి గ్రామపంచాయతీ నూతనంగా ఎన్నికైన గ్రామ సర్పంచ్ మేదరి వీర ప్రతాప్ (టోనీ )ఆధ్వర్యంలో గ్రామం లోని ప్రధాన వీధి ఆకర్షణీయంగా కనిపించేలా పనులు కొనసాగుతున్నాయి. గ్రామపంచాయతీ కార్యదర్శి నెహ్రు సమన్వయంతో బస్టాండ్ సెంటర్ వద్ద ఉన్న మెయిన్ రోడ్డులోని డివైడర్పై గల విద్యుత్ స్తంభాలకు ఎల్ఈడీ రోప్ వైర్లు ఏర్పాటు చేశారు. ఈ ఏర్పాటుతో మెయిన్ రోడ్ మరింత ఆకర్షణీయంగా మారడమే కాకుండా రాత్రి వేళల్లో రోడ్డు స్పష్టంగా కనిపించేలా వెలుగులు వెలుగుతున్నాయి. గ్రామానికి వచ్చిన అతిథులు, వాహనదారులు ఈ మార్పును ప్రశంసిస్తున్నారు. ప్రజల భద్రతతో పాటు గ్రామానికి అందాన్ని తీసుకురావాలనే ఉద్దేశంతో ఈ అలంకరణ చేపట్టినట్లు గ్రామ పాలకవర్గం తెలిపింది.



# అభివృద్ధి లక్ష్యంగా పనిచేయాలి

**- తుంబూరు దయాకర్రెడ్డి దిశానిర్దేశం**

**టీ మీడియా, డిసెంబర్ 29, ఖమ్మం :** ప్రజలు అప్పగించిన బాధ్యతను విస్మరించకుండా, గ్రామాభివృద్ధే పరమావధిగా నూతన ప్రజాప్రతినిధులు పనిచేయాలని తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్ఛార్జి తుంబూరు దయాకర్రెడ్డి సూచించారు. ఆదివారం ఖమ్మంలోని మంత్రి క్యాంప్ కార్యాలయంలో కూసుమంచి మండలం నేలపట్ల గ్రామానికి చెందిన నూతన ప్రజాప్రతినిధులు ఆయనను మర్యాదపూర్వకంగా కలిశారు. ఇటీవల జరిగిన పంచాయతీ ఎన్నికల్లో కాంగ్రెస్ పార్టీ మద్దతుతో ఘన విజయం సాధించిన సర్పంచ్ నూకల శోభన్బాబు, ఉపసర్పంచ్ తుడుం శ్రీనివాసరావు, వార్డు సభ్యురాలు దుంపల వసంతకు దయాకర్రెడ్డి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా సర్పంచ్ను శాలువాతో సత్కరించి అభినందించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ.. ఎన్నికలు ముగిశాయని, ఇకపై గ్రామంలోని ప్రతి గడపకూ ప్రభుత్వ ఫలాలు అందేలా చూడాల్సిన బాధ్యత వారిపై ఉందన్నారు. మంత్రి పొంగులేటి సహకారంతో నేలపట్లకు ప్రత్యేక నిధులు మంజూరు చేయించి, గ్రామాన్ని అన్ని రంగాల్లో అగ్రగామిగా నిలుపుతామని భరోసా ఇచ్చారు. ఈ కార్యక్రమంలో దండ్యాల లక్ష్మణరావు, మాజీ సర్పంచ్ పాలకుర్తి వీరబాబు, నాయకులు జాల శోభన్బాబు, వార నాగరాజు, పాలపాటి కాంతారావు, తుడుం క్రాంతికుమార్, నూకల పూర?చంద్రరావు, తుడుం వెంకన్న తదితరులు పాల్గొన్నారు.



## దయాకర్ రెడ్డిని కలిసిన ట్రస్మా నేతలు

**-సమస్యల పరిష్కారానికి వినతి**

**టీ మీడియా, డిసెంబర్ 29,ఖమ్మం :** తెలంగాణ రెవెన్యూ, గృహ నిర్మాణం, సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి క్యాంప్ కార్యాలయ ఇన్చార్జి తుంబూరు దయాకర్ రెడ్డిని తెలంగాణ రికగ్నైజ్డ్ స్కూల్ మేనేజ్మెంట్ అసోసియేషన్ (ట్రస్మా) జిల్లా, పాలేరు డివిజన్ నూతన బాధ్యులు మర్యాదపూర్వకంగా కలిశారు. సోమవారం ఖమ్మంలోని మంత్రి పొంగులేటి క్యాంపు కార్యాలయంలో దయాకర్ రెడ్డిని కలిసి పుష్పగుఛ్ఛం అందజేశారు. ఇటీవల ఎన్నికైన నూతన కార్యవర్గాన్ని ఈ సందర్భంగా ఆయనకు పరిచయం చేశారు. అనంతరం పాఠశాలల నిర్వహణలో ఎదురవుతున్న పలు సాంకేతిక ఇబ్బందులు, పెండింగ్లో ఉన్న సమస్యలను దయాకర్ రెడ్డి దృష్టికి తీసుకెళ్లారు. వీటిని మంత్రి దృష్టికి తీసుకెళ్లి పరిష్కరించేలా చూడాలని కోరారు. దీనిపై దయాకర్ రెడ్డి స్పందిస్తూ.. సమస్యలను మంత్రి పొంగులేటి దృష్టికి తీసుకెళ్తానని హామీ ఇచ్చారు. నూతన కార్యవర్గానికి అభినందనలు తెలిపారు. ఈ కార్యక్రమంలో ట్రస్మా జిల్లా అధ్యక్షులు జి. కాంతారావు, జిల్లా ట్రెజరర్ వై. నరసయ్య, రాష్ట్ర ఆర్గనైజింగ్ సెక్రెటరీ ఎండి. ఇర్షద్ అహ్మద్, జిల్లా జాయింట్ సెక్రెటరీ బి. నాగార్జున, జిల్లా ఈసీ మెంబర్ కే. నాగేశ్వరరావు పాల్గొన్నారు. పాలేరు డివిజన్ అధ్యక్షులు పొదిల శివకృష?, సెక్రెటరీ బి. శ్రీనివాస్, ట్రెజరర్ కే. సీతారాములు తదితరులు ఉన్నారు.

## పదోన్నతిపై వెళ్తున్న తాసీల్దార్ కీసన్మానం

**టీ మీడియా, డిసెంబర్ 29, చుంచుపల్లి :** చుంచుపల్లి మండల తాసీల్దార్గా విధులు నిర్వహిస్తున్న పి.కృష? డిప్యూటీ కలెక్టర్గా ప్రమోట్ అయ్యారు. ఈ సందర్భాన్నీ పురస్కరించుకుని మండల రేషన్ డీలర్ల సంఘం అధ్యక్షుడు బాలు నాయక్ ఆధ్వర్యంలో డీలర్లు కృష?ను సోమవారం మర్యాదపూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా బాలు నాయక్ మాట్లాడుతూ.. మండలంలో తాసీల్దార్గా కృష? మంచి పేరు తెచ్చుకున్నారన్నారు. ఆయన మరింత ఉన్నత స్థానానికి వెళ్లాలని ఆకాంక్షించారు. ఈ కార్యక్రమంలో విద్యానగర్ కాలనీ ఉప సర్పంచ్ వాసిరెడ్డి మురళితో పాటు, రేషన్ డీలర్లు జి.దేవా, బి.రాజ్ కుమార్, ఏ.సేవిలాల్, జి.పవన్, డి.నాని, బి.ఫూల్ సింగ్, కార్యాలయ సిబ్బంది పాల్గొన్నారు.





## తిప్పనపల్లి రేషన్ షాప్ సీజ్

**టీ మీడియా, డిసెంబర్ 29,చంద్రుగొండ :** భద్రాద్రి కొత్తగూడెం జిల్లా, చంద్రుగొండ మండలం తిప్పనపల్లి రేషన్ దుకాణాన్ని జిల్లా సివిల్ సప్లై అధికారులు సీజ్ చేసినట్లు సివిల్ సప్లై ఆర్ఐ వెంకటేశ్వర్లు సోమవారం తెలిపారు. ఈ నెల 28న రేషన్ షాప్ తనిఖీలో భాగంగా సివిల్ సప్లై అధికారులు చంద్రుగొండ, తిప్పనపల్లి రేషన్ షాపులను తనిఖీ చేయగా రేషన్ డీలర్లు అందుబాటులో లేరు. తిప్పనపల్లి రేషన్ షాప్లో 21 క్వింటాళ్ల బియ్యం లెక్కల్లో తేడా వచ్చినట్లు ఆర్ఐ వెంకటేశ్వర్లు స్పష్టం చేశారు. దీంతో ఈ షాప్ ను సీజ్ చేసి పక్క రేషన్ షాప్ డీలర్ బాలాజీకి అదనపు బాధ్యతలు అప్పగించడం జరిగిందన్నారు.అదేవిధంగా చంద్రుగొండ రేషన్ షాప్ను సీజ్ చేసి డీలర్ వచ్చేవరకు నిర?యాన్ని వాయిదా వేయడం జరిగిందన్నారు. రెండు రేషన్ షాపుల డీలర్ ఒకరే కావడం గమనార్హం. తిప్పనపల్లి రేషన్ షాప్ డీలర్, చంద్రుగొండ రేషన్ షాప్ డీలర్ ధరావత్ రామారావు. ఇతను అధికార కాంగ్రెస్ పార్టీ మద్దతుతో తిప్పనపల్లి పంచాయతీ సర్పంచ్గా ఇటీవల ఎన్నికయ్యాడు. దీంతో అధికారులు ఇతడిపై చర్యలు తీసుకునేందుకు జంకుతున్నట్లు విమర్శలు వినవస్తున్నాయి.

## అంబాల కన్నుమూత

దూరంగా ఉండటం లాంటి సంఘటనలకు చలించి పోయి రాష్ట్ర నాయకత్వాన్ని ఆ గ్రామానికి తీసుకువచ్చి మూడనమ్మకాలను పటాపంచలు చేశారు. ఆయన నమ్మిన సిద్ధాంతానికి కట్టుబడి నేటి వరకు హేతువాదిగా ప్రజలలో కలిసి మమేకమయ్యారు. ఆయన మృతి ఉద్యమానికి తీరని లోటని పలువురు హేతువాద ప్రముఖులు పేర్కొన్నారు. తో మంది ప్రభుత్వ బడిలో చదువు కొనే అవకాసం కల్పించిన నాటి విద్యావేత్త.నర్సయ్య గారు.కాంగ్రెస్ అభిమాని,హేతువాది.

**విద్య వేత్త అంబాల నర్సయ్య**

జీళ్ల చెరువు ప్రభుత్వ పాఠ శాల నాడు 5వ తరగతి వరకు ఉంటే..ఆనాడే హెచ్ ఎం హెూదాలో ఉన్న మరో విద్య వేత్త గొపగాని సత్యం సారు (ఖమ్మం బ్రీత్ అస్పత్రి డాక్టర్ గొపగాని సురేందర్ తండ్రిగారు ) తో కల్సి సొంత డబ్బులు ప్రభుత్వం కు చెల్లించి.ప్రాధమిక పాఠ శాల వేరు చెసి,హైస్కులు 10వ తరగతి వరకు ఏర్పాటు చేయించడం, భవనాలు,సౌకర్యాలు అనాడే దాతల సహకారం తో ఏర్పాటు కు కృషి చేసిన విద్య వేత్త అంబాల నర్సయ్యగారు. ఆ పాఠ శాలలో చదివి న అనేక మంది విదేశాల్లో, ప్రభుత్వ ఉద్యోగాల్లో కూడా స్థిర పడ్డారు.తమ పిల్లల అదే స్కూల్ లో చదివించి ఇంటింటి కి వెళ్లి ఆనాడే (50 ఏళ్ల క్రితం)బడిబాట కార్యక్రమం చేసిన అమరులు.



# అమెరికాలో గార్ల యువతి మృతి

### కుటుంబాన్ని పరామర్శించిన మాజీ ఎంపీ కవిత మాలోత్

**టీ మీడియా, డిసెంబర్ 29, గార్ల :**మహబూబాబాద్ జిల్లా గార్ల మండలం ములకనూరు గ్రామ ఉప సర్పంచ్ కోటేశ్వరరావు గారి కూతురు భావన ఉన్నత చదువుల నిమిత్తం అమెరికాకు వెళ్లింది. ఈ క్రమంలో నిన్న రాత్రి అమెరికాలోని కాలిఫోర్నియా రాష్ట్రంలో జరిగిన రోడ్డు ప్రమాదంలో భావన మ ృతి చెందింది. ఈ విషాదకర వార్తతో ములకనూరు గ్రామంతో పాటు జిల్లావ్యాప్తంగా తీవ్ర విషాదం నెలకొంది.ఈ ఘటన విషయం తెలుసుకున్న వెంటనే భారాస జిల్లా అధ్యక్షులు, మహబూబాబాద్ మాజీ పార్లమెంట్ సభ్యులు కవిత మాలోత్ మ ృతురాలి స్వగ ృహానికి చేరుకుని కుటుంబ సభ్యులను పరామర్శించారు. భావన తల్లిదండ్రులు, కుటుంబ సభ్యులను ఓదార్చి ధైర్యం చెప్పారు.ఈ సందరరేగా కవిత మాలోత్ మాట్లాడుతూ, భావన మ ృతదేహాన్ని త్వరితగతిన స్వగ్రామానికి తీసుకొచ్చేందుకు భారత రాయబార కార్యాలయం ద్వారా అవసరమైన అన్ని చర్యలు చేపడతామని హామీ ఇచ్చారు. ఈ విషయంలో పూర్తి సహకారం అందిస్తానని తెలిపారు.అమెరికాలో ఉన్నత చదువుల కోసం వెళ్లిన యువతి అనూహ్యంగా మ ృతి చెందడం పట్ల గ్రామంలో తీవ్ర విషాద ఛాయలు అలుముకున్నాయి. స్థానిక ప్రజాప్రతినిధులు, పార్టీ నాయకులు, గ్రామస్తులు పెద్ద సంఖ్యలో కుటుంబానికి సంఘీభావం తెలిపారు.

## ఘోర రోడ్డు ప్రమాదం

పోలీసులు వెంటనే ఘటన స్థలానికి చేరుకొని గాయపడిన మరో ముగ్గురిని చికిత్స నిమిత్తం 108 అంబులెన్స్ లో ఖమ్మం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. కారులో చనిపోయి ఇరుక్కుపోయిన మ ృతదేహాలను బయటకు తీసి పోస్టుమార్టం మొత్తం మార్చురీ తరలించారు. కారులో ఉన్న వ్యక్తులు పూరి జగన్నాథ యాత్ర చేసుకొని వస్తునట్లు సమాచారం.. కారులో చనిపోయిన వ్యక్తుల వివరాలు: చిల్లర బాలక ృష? (కార్ డ్రైవర్), రాయల అనిల్ వీరి స్వగ్రామం జాఫర్ గాడ్ జనగాం గా గుర్తించారు.ప్రభుత్వ ఆసుపత్రిలో చికిత్స పొందుతున్న వ్యక్తులు అజయ్, కొల్లిపాక క్రాంతి, గట్టు రాకేష్. ఈ ముగ్గురి స్వగ్రామం స్టేషన్ ఘన్పూర్ ఉప్పుగల్లు గ్రామానికి చెందిన వారుగా గుర్తించారు.

# ఎస్సీ ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని నిరసన

**టీ మీడియా, డిసెంబర్ 27,ఖమ్మం :**ఎస్సీ , ఎస్టీ చట్టాన్ని పటిష్టంగా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కమిషన్ ఆదేశాలను తూచ తప్పకుండా అమలు చేయాలని , ఎస్సీ , ఎస్టీ కేసుల్లో స్టేషన్ బెయిలు ఇవ్వటాన్ని ఉపసంహరించుకోవాలని , ఎస్సీ , ఎస్టీ చట్టం సూార్తిని కాపాడి , ప్రజాస్వామ్యాన్ని పరిరక్షించాలని డిమాండ్ చేస్తూ బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ( తెలంగాణ ) ఆధ్వర్యంలో శనివారం జిల్లా పరిషత్ సెంటర్ లోని డాక్టర్ బి.ఆర్ . అంబేద్కర్ విగ్రహం ఎదుట నిరసన కార్యక్రమాన్ని నిర్వహించారు. నినాదాలు చేస్తూ , ప్ల కార్డులను ప్రదర్శించారు. అనంతరం లంబాడి హక్కుల పోరాట సమితి రాష్ట్ర అధ్యక్షులు బానోతు బద్రు నాయక్ అధ్యక్షతన జరిగిన సభలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ కన్వీనర్ గుంతెటి వీరభద్రం , అడ్వకేట్ నేరెళ్ల శ్రీనివాస్ , కో బి కన్వీనర్ నకరికంటే సంజీవరావు , వీర నారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయి , అడ్వకేట్ షేక్. నజీమా లు మాట్లాడుతూ పై డిమాండ్లతో పాటు ఎస్సీ, ఎస్టీ సబ్ ప్లాన్ నిధులను మళ్లించకుండా గూడే లను, తండాలను అభివ ృద్ధి చేయాలని , ఈ నిధులను సకాలంలో ఖర్చు పెట్టాలని , లేని పక్షంలో అభివ ృద్ధి కుంటు పడటమే కాకుండా మంజూరు చేసిన కొట్లాది రూపాయల నిధులు మరిగిపోతాయని అన్నారు. జిల్లా కేంద్రమైన ఖమ్మం నగరంలో గల అంబేద్కర్ భవనం శిథిలావస్థచేరుకుందని , దీనిని తొలగించి అధునాతన భవన నిర్మాణం చేపట్టాలని డిమాండ్ చేశారు అదేవిధంగా జిల్లావ్యాప్తంగా ఎస్సీ, ఎస్టీ , కమిటీ హాల్స్ నిర్మాణాలను చేపట్టాలని కోరారు. ఎస్సీ ఎస్టీ కేసుల విషయంలో అధికారుల ఉదాసీనత ,నిర్లక్ష్య వైఖరి మురళి , నకరికంటి సంజీవరావు కేసుల విషయంలో స్పష్టంగా కనిపిస్తోందని ఆరోపించారు. అధికారులు వీటిపై దృష్టి పెట్టి , సానుకూల దృక్పథంతో సమస్యల పరిష్కారానికి తోడ్పాటు నివ్వాలని విజ్ఞప్తి చేశారు. లేనిపక్షంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ ఆధ్వర్యంలో ఆందోళన కార్యక్రమాలను తల పెడతామని హెచ్చరించారు. జిల్లా కలెక్టర్ ఎస్సీ ఎస్టీ అట్రాసిటీ కేసులపై, విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ పై



సమీక్ష సమావేశం నిర్వహించాలని సమీక్ష సమావేశం ఏర్పాటు చేయాలని కోరారు. త్వరితగతి గా కాలా పరిమితి దాటిన విజిలెన్స్ మానిటరింగ్ కమిటీ నూతనంగా ఏర్పాటు చేయాలని విజ్ఞప్తి చేశారు.తొలుత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బి.ఆర్. అంబేద్కర్ విగ్రహానికి నివాళులర్పించారు.ఈ కార్యక్రమంలో బహుజన జాయింట్ యాక్షన్ కమిటీ నాయకులు దాసరి శ్రీను ( మాల మహానాడు జిల్లా అధ్యక్షుడు ), కామ ప్రభాకర్, పడిగ పల్లి నాగేశ్వరరావు, నారుమళ్ళ వెంకటేశ్వర్లు, వీరన్న నాయక్ ,శ్రీనివాస్ ,చింతల వెంకటేశ్వర్లు ,కుక్కల రాములు ,జి . అర్జునరావు ,నాగేందర్ కుమార్ ,జ్యోతి ,లక్ష్మి ,క ృష?వేణి, స్పందన, శ్రీదేవి, షరీఫా, సరోజని, లత , సుధ , కోమలి, స్వాతి, తలారి శేఖర్ తదితరులు పాల్గొన్నారు.

# ఇంటి నెంబర్లు కేటాయించాలి...

**కరెంట్ మీటర్లు బిగించాలి**

**పువ్వాడ ఉదయ్ నగర్ వాసుల గోడు**

**వీర నారీమణుల ఆశయ సాధన సమితి**

**ఆధ్వర్యంలో జాయింట్ కలెక్టర్ శ్రీజకు వినతి**

**టీ మీడియా, డిసెంబర్ 27, రఘునాథపాలెం**

తమకు ఇంటి నెంబర్లను కేటాయించాలని, అదేవిధంగా కరెంట్ మీటర్లు బిగించాలని రఘునాథపలెం మండలంలోని పువ్వాడ ఉదయ్ నగర్ వాసులు తమ గోడు వినిపించారు. వీరనరీమణుల ఆశయ సాధన సమితి ఆధ్వర్యంలో సోమవారం జాయింట్ కలెక్టర్ శ్రీజకు వినతిపత్రం సమర్పించారు. పువ్వాడ ఉదయ నగర్ వాసులు వీరనారీమణుల ఆశయ సాధన సమితి జిల్లా అధ్యక్షురాలు భూక్య ఉపేంద్ర బాయికి తమ గోడు వినిపించగా, ఆమె జాయింట్ కలెక్టర్ శ్రీజకు వినతి పత్రాన్ని సమర్పించి, అనంతరం ఉపేంద్ర బాయి మాట్లాడారు. ఓర్సు రంగమ్మ, కాసా బోయిన, అలివేలు మంగమ్మ, బత్తుల నాగేంద్ర, భూక్య శ్రీకాంత్, భూక్య నాగేంద్ర, తేనె యమున, అమరారపు సరోజిని, కందునూరి రేణుక, మునిగాల వనజల ప్లాట్లకు నెంబర్లు ఉన్నాయని, వీరంతా ఇల్లు కట్టుకుని గత పది సంవత్సరాలుగా నివసిస్తున్నారని తెలిపారు. వీరికి ఇంటి నెంబర్లు రాకపోవడం కొందరికి కరెంట్ మీటర్లు బిగించకపోవడం ఫలితంగా కేంద్ర రాష్ట్ర ప్రభుత్వాల సంక్షేమ పథకాలు దక్కటం లేదన్నారు. గ్రామ పంచాయతీ కార్యాలయానికి ఎన్నోసార్లు వెళ్లిన, వినతులు చేసినా పంచాయతీ కార్యదర్శి డబ్బులు డిమాండ్ చేస్తూ వీరికి ఇంటి నెంబర్లు కేటాయించడం లేదని ఆరోపించారు. డబ్బులు ఇచ్చినవారికి కేవలం ప్లాట్లు ఉండి ఎలాంటి ఇంటి నిర్మాణం లేకపోయినా వారికి మాత్రం ఇంటి నెంబర్ కేటాయిస్తున్నారని విమర్శించారు. ప్రస్తుత సర్పంచ్ సిద్దిక్ తాలూకు బంధువు సలీమా, మరో మహిళ జలగం రాజేశ్వరిలతోపాటు ఖమ్మంలో నివసించే వందనపు రత్నకుమారికి కూడా కేవలం ప్లాట్‌కు ఇంటి నెంబరు కేటాయించారని తెలిపారు. తమకు ఓట్లు వేయలేదని కక్షతో సర్పంచ్ సిద్దిక్ ఇలా వ్యవహరిస్తున్నాడని ఆరోపించారు. అర్హులైన వారికి ఇంటి నెంబర్లు కేటాయించకపోవడం దారుణమని ఆవేదన వ్యక్తం చేశారు. ఇదే సమయంలో సదురు వందనపు రత్నకుమారికు, పైన పేర్కొన్న లబ్దిదారులతోపాటు కాకపోతే ప్రభుత్వ సర్వే నెంబర్ 192 లో 75 చదరపు గజముల ప్లాటు ఉందని, ఇంటి నిర్మాణం లేదని అయినప్పటికీ అసెస్మెంట్ నెంబర్ 601, ఇంటి నెంబరు 4బి 155 కేటాయించారని పేర్కొన్నారు. ఇదంతా సర్పంచ్, గ్రామ కార్యదర్శి మహేష్‌లు కలిసి చేస్తున్నారని ఆరోపించారు. కొంతమంది లబ్ధిదారులకు



జీవో 58 ప్రకారం క్రమబద్ధీకరించాల్సి ఉందని, వీరంతా దరఖాస్తులు సమర్పించుకున్నారని చెప్పారు. కాగా సదరు రత్నకుమారి తన లాయర్ ద్వారా 192 సర్వేలో ఇల్లు నిర్మించుకొని, గత పది సంవత్సరాల నుండి నివసిస్తున్న వారికి ఇది తన భూమిగా ప్రకటిస్తూ నోటీసులు పంపించిందని అన్నారు.

గతంలోని ఇది ప్రభుత్వ భూమిగా స్పష్టం చేసిన అధికారులు ఈ అంశంపై స్పందించాలని డిమాండ్ చేశారు. సర్పంచ్, గ్రామ కార్యదర్శిపై చట్టపరమైన, శాఖపరమైన చర్యలు తీసుకోవాలని కోరారు. ఈ కార్యక్రమంలో లబ్ధిదారులు యమున, వనజ, నీలా, నాగేంద్ర, రంగమ్మ, అలివేలు, సుభద్ర, సరోజిని తదితరులు పాల్గొన్నారు.



# ముగిసిన రాష్ట్రస్థాయి మోడ్రన్ కబడ్డీ పోటీలు

- **మేడ్చల్ జిల్లాకు మొదటి బహుమతి**

**టీ మీడియా, డిసెంబర్ 27, కామేపల్లి**

మండలంలో గత మూడు రోజులుగా కొనసాగిన రాష్ట్ర స్థాయి మోడరన్ కబడ్డీ పోటీలు సోమవారంతో ముగిశాయి. ఈ పోటీలలో మేడ్చల్ జిల్లాకు రాష్ట్రస్థాయి పోటీలో మొదటి బహుమతిని పొందారు. దీంతో ప్రథమ స్థానం దక్కించుకున్న మేడ్చల్ క్రీడాకారులకు సీల్డ్‌లను మోడ్రన్ కబడ్డీ వ్యవస్థాపకులు రామ్‌రెడ్డి, రాష్ట్ర అగ్రికల్చర్ కమిషన్ డైరెక్టర్ రామ్‌రెడ్డి గోపాల్‌రెడ్డి చేతుల మీదుగా అందజేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ తెలంగాణ రాష్ట్రంలో కామేపల్లి మండలాన్ని గుర్తించి కామేపల్లి లోమోడరన్ కబడ్డీ పోటీలు నిర్వహించినందుకు నిర్వాహకులను ప్రత్యేకించి అభినందించారు. కామేపల్లో కబడ్డీ పెట్టండి అన్ని ఏర్పాట్లు చూసుకుంటా అని ముందుకు వచ్చి ఖర్చు పెట్టి పోటీలు పెట్టించిన కెప్టెన్ బంజర మాజీ సర్పంచ్ మోడ్రన్ కబడ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, జిల్లా అధ్యక్షులు అరెం రవిని ప్రత్యేకించి అభినందించారు. రానున్న రోజుల్లో క్రీడాకారులను ప్రోత్సహించాలని ప్రభుత్వాలు అన్నివిధాలుగా క్రీడాకారులను ఆదుకోవాలని కోరారు. గెలుపు ఓటములు సహజమేనని ఎవరు నిరూత్సహపడకూడదని అన్నారు. ఈ కార్యక్రమంలో మోడరన్ కబడ్డీ రాష్ట్ర ఉపాధ్యక్షులు, ఖమ్మం జిల్లా అధ్యక్షులు అరెం రవి, ఈసం రంగారావు, ఎస్సై శ్రీకాంత్, కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు గింజల నరసింహరెడ్డి, స్థానిక సర్పంచ్ అజ్మీర బుల్లి ఉప సర్పంచ్ నాగమణి, తోటకూరి శివయ్య, పత్తే అహ్మద్, గుజ్జర్లపూడి రాంబాబు రాందాస్, భారీ, రాజు తదితరులు పాల్గొన్నారు.

# ఉపాధి హామీ చట్టాన్ని యథావిధిగా కొనసాగించాలి

- **వ్యకాస రాష్ట్ర నాయకులు**

**యర్రా శ్రీనివాసరావు**

**టీ మీడియా, డిసెంబర్ 27, ఖమ్మం రూరల్**

కేంద్ర ప్రభుత్వం మహాత్మ గాంధీ గ్రామీణ ఉపాధి హామీ చట్టాన్ని పేరు మార్చి కొత్తగా తీసుకొచ్చిన వీబీజీ రాంజీ పథకాన్ని రద్దు చేయాలని వ్యవసాయ కార్మిక సంఘం రాష్ట్ర కమిటీ సభ్యులు యర్రా శ్రీనివాసరావు కేంద్ర ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పేరుని రద్దు చేయాలని కోరుతూ మండలంలోని తెల్దారుపల్లి, కాచిరాజుగూడెం, ఎదులాపురం, పోలేపల్లి గ్రామాల్లో సోమవారం మోదీ దిష్టి బొమ్మను, ప్రతులను దగ్ధం చేశారు. ఈ సందర్భంగా శ్రీనివాసరావు మాట్లాడుతూ... మోదీ అధికారం చేపట్టిన 11 ఏళ్లలో కార్మిక చట్టాలను, పథకాలను ఎత్తివేస్తూ అంబానీలకు, ఆదానీలకు ఈ దేశ సంపద దోచిపెడుతున్నాడని విమర్శించారు. పేదలను నిరుపేదలుగా చేయడమే బిజెపి లక్ష్యం అన్నారు. ఉపాధి హామీ చట్టాన్ని వీబీజీ రామ్ జీ పేరుతో తీసుకురావడం దుర్మార్గం అన్నారు. ఇప్పటికైనా చట్టానికి పాత పేరు కొనసాగించాలని, లేనిపక్షంలో వ్యవసాయ కార్మిక సంఘం ఆధ్వర్యంలో ఆందోళనలు, పోరాటాలు నిర్వహిస్తామని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో రైతు సంఘం జిల్లా నాయకులు సుదర్శన్ రెడ్డి, వ్యవసాయ కార్మిక సంఘం డివిజన్ కార్యదర్శి నంద్ర ప్రసాద్, సంఘం మండల అధ్యక్ష, కార్యదర్శులు కారుమంచి గురవయ్య, వడ్లమూడి నాగేశ్వరరావు, సంఘం మండల నాయకులు దుండిగల రాంబాబు, నాగయ్య, ఏపూరి మల్సూర్, మామిండ్ల మధుసూదన్ రెడ్డి, తమ్మనబోయిన ఉష, నిర్మల, వీరమ్మ, మొక్క నాగేశ్వరరావు గౌడ్, గుడిపాటి ఉదయ్, కటికాల రాములు, ఎరుకల వీరభద్రం, దండగల శ్రీను, భద్రయ్య, వెంకన్న, ఉపాధి కూలీలు యల్లమ్మ, నాగమ్మ, శేషమ్మ, సావిత్రమ్మ తదితరులు పాల్గొన్నారు.

## ప్రాధాన్యత కార్యక్రమాలపై

వరకు కేవలం 14.31 కోట్ల రూపాయలు మాత్రమే అందజేయడం జరిగిందని, యువతకు, విద్యార్థులకు విద్య రుణాల పట్ల అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ సూచించారు.పంట రుణాల పంపిణీలో బ్యాంకర్లు మంచి పురోగతి సాధించారని, వ్యవసాయ ఇన్ ఫ్రా రుణాలకు సంబంధించి కేవలం 19 శాతం మాత్రమే పంపిణీ చేయడానికి గల కారణాలను అదనపు కలెక్టర్ అడిగి తెలుసుకున్నారు. వ్యవసాయ ఇన్ ఫ్రా పెంపుదలకు బ్యాంకులు ఎటువంటి రుణాలు మంజూరు చేస్తాయి, వాటిని ఎలా రైతులు వినియోగించుకోవాలో అవగాహన కల్పించాలని అదనపు కలెక్టర్ వ్యవసాయ అధికారులకు సూచించారు. ఎం.ఎస్.ఎం.ఈ. లకు 2025-26 లో 2968 కోట్ల రుణాల పంపిణీ లక్ష్యం కాగా సెప్టెంబర్ చివరి నాటికి 1503 కోట్ల రుణం పంపిణీ చేయడం జరిగిందని అన్నారు. 9 వేల 113 స్వశక్తి సంఘాలకు 994 కోట్ల 48 లక్షలు బ్యాంకు రుణాలు అందించామని అధికారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎల్డిఎం రవి ప్రసాద్, ఈడి. ఎస్సీ కార్పొరేషన్ నవీన్ బాబు, గిరిజన సంక్షేమ శాఖ అధికారి విజయలక్ష్మి, బ్యాంకు అధికారులు, వివిధ శాఖల అధికారులు, తదితరులు పాల్గొన్నారు.